మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

గారి పర్యవేక్షణలో వెలువడుతున్న తెలుగు
ధార్మిక మాసపత్రిక

పైగామ్ ఎ హిదాయత్

సంపుటి: 3 సంచిక: 11 నవంబర్ 2015 వెల: 20/-

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

చందాలు, అభిప్రాయాలు పంపవలసిన చిరునామా

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony, Saidabad,
Hyderabad - 500059.
Phone: 9030557865

పాఠకుల కోరికపై ఇప్పుడు "ఉర్దూ అవాజ్" లోనూ ప్రచురితమౌతుంది.

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు

Ac. no:035210011034204
MOHD ABDUL QAVI,
ANDHRA BANK,
MALAKPET BRANCH

విషయ సూచిక

ఖుర్‌ఆన్ సందేశం
సూరే కౌసర్ 5

హదీస్ సందేశం
ఉపకారం 7

ఆదర్శ జీవితం
మదీనా వైపుకు 10

సమీక్ష
ఇదిగోండి జవాబు 13

సామాజికం
"సఫర్" ఇస్లాం దృష్టిలో 18

చరిత్రార్థులు
హైదర్ అలీ (1722–1782) 23

సందేహాలు సమాధానాలు 24

ఖుర్‌ఆన్ కా పైగామ్
సూరే కౌసర్ 27

హదీస్ కా పైగామ్
ఎహ్‌సాన్ 29

సీరత్ సంచిక
సూయే మదీనా 32

తబ్‌సిరహ్
జవాబ్ హాజిర్ హై 36

ఇస్లాంహా ముఆషిరహ్
"సఫర్" ఇస్లాం కీ నజర్ మే 40

ఆప్ కే ముసాయిల్ ఔర్ ఉన్ కా హల్ 45

సంక్షిప్త వార్తలు: 48

పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

ఖుర్‌ఆన్ సందేశం

సేరోవ్ని స్రేష్టించిన నీ ప్రభువు పేరుతో చదువు

సూరే కౌసర్

మూడు వచనములు గల ఈ సూరా మక్కాలో అవతరించింది.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ بسم الله الرحمن الرحيم

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

ఇన్నా ఆతైనా కల్ కౌసర إِنَّا أَعْطَيْنَاكَ الْكَوْثَرَ

(ఓ ప్రవక్తా!) వాస్తవానికి మేము మీకు కౌసర్ ను ప్రసాదించాము.

"కౌసర్" అంటే "ఎంతో మేలైన" అని అర్థం. మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆధీనములో ఇవ్వబడిన ఓ స్వర్గపు సెలయేరు పేరు కూడా కౌసరే. మీ సంతతికి చెందినవారు రేపు ప్రళయదినాన దాని ద్వారా తమ దాహము తీర్చుకుంటారు. ఆ సెలయేరులోని (నీళ్ళు త్రాగే) పాత్రల సంఖ్య ఆకాశములోని నక్షత్రాలతో సమానము. పై వచనములో "కౌసర్" అనే పదానికి "ఎంతో మేలు" అని అనువదిస్తే అందులో ఇహపరలోకపు మేలు అలాగే కౌసర్ సెలయేరు అన్నీ వచ్చేస్తాయి.

ఫసల్లి లిరబ్బిక వన్‌హర్ فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ

కాబట్టి మీరు మీ ప్రభువు (మెప్పు) కొరకు నమాజు చేయండి మరియు ఖుర్బానీ (బలి) ఇవ్వండి.

ఇన్న షానిఅక హువల్ అబ్‌తర్ إِنَّ شَانِئَكَ هُوَ الْأَبْتَرُ

నిజానికి మీ శత్రువే (అసలు సిసలైన) "అబ్ తర్" (వేర్లు తెగిన వాడు).

దివ్య ఖురాన్ లో “అబ్ తర్” అనే పదం ఉంది. దీని తెలుగు అనువాదం “వేర్లు తెగిన వాడు”. అరబ్ వారు మొగపిల్లలు లేని వారిని “వేర్లు తెగిపోయిన వాడు” (అబ్ తర్) అని ఆరోజుల్లో అనేవారు. ఎందుకంటే వేర్లు తెగిపోయిన వృక్షం ఎలాగైతే ముందు ముందు బ్రతకదో అలాగే మొగపిల్లలు లేనివారి వంశం, వారి నామము వారితోనే అంతమైపోతాయి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుమారుడు మరణించినప్పుడు మక్కా లోని వారి శత్రువులు ముఖ్యంగా “ఆస్ ఇబ్నే వాయిల్” ప్రవక్త గారిని (నఊజుబిల్లాహ్) “అబ్ తర్” అని దూషించడం మొదలు పెట్టాడు. దానికి జవాబుగా ఈ వచనములో అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చాడు “ఒక పిల్లవాడ్ని నీ నుండి దూరం చేస్తే ఏం, అల్లాహ్ నీకు ఇరు లోకాలలో ఎంతో మేలును ప్రసాదించాడు/కౌసర్ సెలయేరును ప్రసాదించాడు. ఇక నిన్ను అబ్ తర్ అని దూషిస్తున్న వారి మాటలను పట్టించుకోకు. నిజానికి అసలైన “అబ్‌తర్” వారే. ఎందుకంటే నీ నామమును, నీ మహోత్కార్యాలను గురించి ప్రస్తావించువారు, నీ ధర్మాన్ని ముందుకు నడిపించువారు అనేకమంది ఉన్నారు, ఉంటారు. నీ నామము అలాగే నిలిచిపోతుంది. నీ శత్రువులే వేర్లు ఊడిపోయిన చెట్టు వలే అంతరించిపోతారు. వారి ఆచూకీ కూడా మిగలాదు. ఈ వచనాలలో ప్రవచించినట్లే జరిగింది. ఇవాల్టికి కూడా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి నామము, వారి బోధనలు అలాగే చిరస్మరణీయంగా ఉన్నాయి, ఉంటాయి. వారిని దూషించినవారు మాత్రం) పూర్తిగా అంతరించిపోయారు.

పాఠక మహాశయులకు శుభవార్త.

ఆధునిక మాధ్యమాల ద్వారా ఇస్లామీయ ఆధ్యాత్మిక బోధనలను తెలుగు భాషలో ముస్లిం మరియు ముస్లిమేతర సోదరుల చేరువలోకి తీసుకురావాలనే ధ్యేయంతో దాదాపు 2010 నుండి చేపట్టిన కృషి ఇవాళ మరో మెట్టు ఎక్కనుంది. రెండు సంవత్సరాల నిరంతర శ్రమ తరువాత 2012లో ప్రభుత్వ అనుమతితో పైగామ్ ఎ హిదాయత్ మంత్లీ పాఠకుల చేతుల్లో కి చేరింది. దీనిపై అల్లాహ్‌కు కృతజ్ఞతలు చెల్లించుకుంటూ పాఠకుల, ప్రముఖుల నుండి వచ్చే సలహాల సాయంతో ఈ పత్రికను మరింత మెరుగుపరిచే ప్రయత్నంలో లీనమై దాదాపు మూడు సంవత్సరాల తరువాత ఈ పత్రికను కొంత వరకు ప్రజలకు లాభదాయకంగా చేయడంలో సఫలమయ్యాము. దీన్ని మరింత లాభదాయకం చేసేందుకు ప్రయత్నిస్తున్నాము. దేవుని దయతో మా ప్రయత్నాన్ని మరో అడుగు ముందుకు తీసుకెళుతూ పైగామ్ ఎ హిదాయత్ వెబ్ సైట్ ను ఆరంభిస్తున్నాము. ప్రస్తుతం దీని ద్వారా మీరు పైగామ్ ఎ హిదాయత్ పత్రికను ఉచితంగా చదవడం, డౌన్లోడ్ చేసుకోవడం, ఇతరులతో షేర్ చేయడం తోపాటు మీ సందేహాలకు వెంటనే ఫత్వాలు, మా ప్రచురణల ఉచిత డౌన్‌లోడ్, ఆన్‌లైన్ కంప్లెయింట్స్ వంటి సదుపాయాలను కల్పిస్తున్నాము. ముందు ముందు ఆనేక అంశాలపై ప్రామాణిక ఇస్లామిక్ వీడియోస్, ఆడియోస్ అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నాము. మీ దుఆలతో, మీ సలహాలతో మాకు సహకరించగలరు. మా వెబ్‌సైట్:

paighamehidayath.weebly.com
paighamehidayath.tk

మహా ప్రవక్త మహితోక్తులు

ఉపకారం

"ఉపకార గుణం" కూడా కారుణ్యమనే వృక్షానికి కాసే ఫలాలలో ఒకటి. "ఉపకారం" లేక "మేలు" అంటే, ఒక వ్యక్తికి ఏదైనా లాభం చేకూర్చే పని చేయడం. అతనేదైన అవసరంలో ఉన్నప్పుడు అతని అవసరాన్ని తీర్చడమో, లేదా అతనికేదైనా కానుకగా ఇవ్వడమో, అతను ఏదైనా బాధలో ఉన్నప్పుడు ఆ బాధను దూరం చేయడానికి ప్రయత్నించడమో, అతనికి ఉపశమనం కలిగించే పని చేయడమో చేయాలి. అతని సుఖ సంతోషాలకు కారణమయ్యే ఏదో ఒక పని చెయ్యడాన్నే "ఉపకారం" లేక "మేలు" అంటారు.

దైవ ప్రవక్త మహనీయులు తన అనుచర సమాజానికి "ప్రజలకు ఏదో ఒక రూపంలో మేలు చేయమని" ప్రోత్సహించారు.

■ హజ్రత్ అనస్ మరియు హజ్రత్ అబ్దుల్లా రజియల్లాహు అన్‌హుమా గార్ల ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా ఉపదేశించారు: "సమస్త సృష్టి అల్లాహ్ కుటుంబమే. ఆ కుటుంబానికి ఉపకారము చేసే దాసులను మాత్రమే అల్లాహ్ తన సృష్టితా లన్నిటికన్నా ఎక్కువగా ప్రేమిస్తాడు." (మిష్కాత్)

సూచనలు: ఎవరైనా ఒక కుటుంబానికి మేలు చేస్తే వారి హృదయంలో అతనికో ప్రత్యేక స్థానం ఏర్పడుతుంది. ఇది మన ప్రాపంచిక సూత్రం కూడా! దేవుని వ్యవహారము కూడా ఇదే అని ఈ హదీసులో చెప్పడం జరిగింది. ఎవరైనా దేవుని కుటుంబమైన ప్రజలకు, ఇతర సృష్టిరాసులకు మేలు చేసినట్లయితే అతడు దైవానికి అత్యంత ప్రీతిపాత్రుడవుతాడు.

ఇక్కడ ఒక విషయం దృష్టిలో ఉంచుకోవాలి. దైవకారుణ్యానికి, దైవ ప్రీతికి దూరం చేసే ఎలాంటి ఘోర పాపాలకు పాల్పడని వారికి మాత్రమే ఈ శుభాలు వర్తిస్తాయి. ఈ విషయం ఇంతకుముందు కూడా అనేక సార్లు ప్రస్తావించడం జరిగింది.

ఉదాహరణకు ఒక రాజు, తన రాజ్యంలోని ప్రజల పట్ల సత్ ప్రవర్తన కలిగి ఉన్నవారే నా ప్రేమకు, నా సంతోషానికి పాత్రులవుతారని, వారిని తాను బహుమతులతో సత్కరిస్తానని ప్రకటించాడనుకుందాం. నేరమే తన వృత్తిగా చేసుకుని, క్షమించరాని నేరాలు చేసేవారు, కొందరి పట్ల మంచి ప్రవర్తనతో మసులుకున్నప్పటికీ ఆ రాజు ప్రకటించిన విధంగా ఆ రాజు ప్రేమకు, బహుమానాలకు,

సత్కారాలకు అర్హులు కాలేరు. అలాగే ఇక్కడ కూడా అర్థం చేసుకోవాలి.

■ హజ్రత్ హుజేఫా రజియల్లాహు అన్హు గారి కథనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా ఉపదేశించారు:

"మీరు ఇతరులను అనుకరించేవారుగా మారకండి. ఇతరులు ఉపకారం చేస్తే మేమూ ఉపకారము చేస్తాము, ఇతరులు దౌర్జన్యం చేస్తే మేమూ అదే వైఖరిని అవలంభిస్తాము అని అనకండి. ఇతరులు మేలు చేసినా, కీడు చేసినా మేము మాత్రం చెడును అవలంభించక మేలే చేస్తామని మీ మనసులలో ధృఢ నిర్ణయం కలిగి ఉండండి". (తిర్మిజీ)

సంగ్రహణ: అంటే ప్రపంచ పోకడ ఉపకారం, ఉత్తమ నడవడుల పోకడ అయినా, లేక దుర్మార్గం, దౌర్జన్యాల వైఖరి అయినా, ఏదైనా సరే విశ్వాసుల వైఖరి మాత్రం ఇతరులకు ఉపకారం చేసేదిగా, వారిపట్ల మేలైన వైఖరి అవలంభించేదిగా మాత్రమే అయి ఉండాలని అర్థం.

మన పట్ల సత్ ప్రవర్తనతో మెలిగే వారితో మాత్రమే కాకుండా, మన పట్ల దురుసుగా, చెడుగా ప్రవర్తించే వారి పట్ల కూడా ఇదే ఉపకార వైఖరి కలిగి ఉండాలి. హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు గారు ఉల్లేఖించిన ఓ హదీసులో "నాతో సంబంధాలు తెంచుకునేవారితో నేను సత్ సంబంధాలు పెంచుకోవాలని, నాకు ఇవ్వని వారికి, సందర్భం వచ్చినప్పుడు నేను ఇవ్వాలని అల్లాహ్ నన్ను ఆదేశించాడు" అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు తెలిపిఉన్నారు.

■ హజ్రత్ అనస్ రజియల్లాహు అన్ హు గారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ విధంగా సెలవిచ్చారు: "ఎవరైనా నా అనుచర సమాజంలోని ఓ వ్యక్తిని సంతోషపరచడానికి, అతని ఏదైనా అవసరం తీరిస్తే, అతడు నన్ను సంతోషపరచినట్లు. ఎవరైతే నన్ను సంతోషపరుస్తాడో అతడు అల్లాహ్ ను సంతోషపరచినట్లు. ఎవరైతే అల్లాహ్ ను సంతోషపరుస్తాడో, అతడికి అల్లాహ్ స్వర్గ ప్రవేశం కల్పిస్తాడు". (బైహఖీ)

సంగ్రహణ: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి తన అనుచర సముదాయం వట్ల ఎంతటి ప్రత్యేక సంబంధ బాంధవ్యాలుండేవో ఈ హదీసు ద్వారా మనం అంచానా వేయవచ్చు. ప్రవక్త అనుచర సమాజం లోని ఒక వ్యక్తిని సంతోషపరచడానికి, ఏదైనా అతని అవసరాన్ని తీర్చడం స్వయంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారిని సంతోషపరచే కార్యమని, దీని ఫలితం దైవప్రసన్నత, మరియు స్వర్గమని ఈ హదీసులో సెలవీయడం జరిగింది.

■ హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్ హు గారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు:

"ఒక దైవదాసుడు, భర్త లేని నిస్సహాయ మహిళ మరియు అగత్యపరుడైన పేదవాని పనుల్లో, వారి అవసరాలు తీర్చడానికి శ్రమించినట్లైతే అతని పుణ్యఫలం అల్లాహ్ మార్గంలో శ్రమించిన యోధునితో సమానంగా పరిగణించబడుతుంది.

ఉల్లేఖనకర్త ఇలా అంటున్నారు:

ఇంకా అలుపు లేకుండా రాత్రంతా నమాజులు చేసి, ఎడతెగకుండా ఉపవాసాలు

పాటించే వారికి లభించినంత పుణ్యఫలం వీరికి లభిస్తుందని కూడా వారు (సల్లల్లాహు అలైహి వసల్లం) సెలవిచ్చారు. (బుఖారీ; ముస్లిం)

సందేశాలు: సృష్టిలో ఎవరికైనా ఏ విధమైన ఉపకారము చేసినా అది దైవ ప్రసన్నత కోసం చేయబడిన కార్యమే అవుతుందని పై హదీసుల ద్వారా మనం తెలుసుకున్నాము. కానీ ప్రత్యేకించి ఏ ఆధారమూ లేని నిస్సహాయ మహిళకు, పేదవాడికి సహాయం చేయడం, వారి పనుల్లో శ్రమించడం ఎంతో గొప్ప కార్యమని, అలాంటి దాసులకు దైవ మార్గంలో జిహాద్ చేసే యోధులు, రాత్రంతా నమాజులు చేసే, అవిరామంగా ఉపవాస వ్రతం పాటించే భక్తులతో సమానంగా పుణ్యఫలం లభిస్తుందని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది.

■ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉపదేశించారని హజ్రత్ అబూజర్ గిఫారీ రజియల్లాహు అన్హు గారు ఉల్లేఖించారు:

"ఏ విధమైనటువంటి ఉపకారాన్నీ మీరు అల్పమైనదిగా భావించకండి. మీ సోదరునికి ఇవ్వడానికి మీ దగ్గర ఏమీ లేకపోతే వికసిత మోముతోనే అతడ్ని కలుసుకోండి. మీరెప్పుడైనా మాంసం కొని వండినట్లైతే పులుసు కొద్దిగ ఎక్కువగా పెట్టి ఒక గరిటెడైనా సరే అది మీ పొరుగువారికి పంపండి". (తిర్మిజీ)

సందేశాలు: అంటే ప్రతీ ఒక్కరూ తమ బంధుమిత్రులతో, ఇరుగు పొరుగు వారితో సత్ప్రవర్తన కలిగి ఉండాలి. శక్తిమేరకు వారికి కానుకలు పంపుతూ ఉండాలి. కానుకగా ఇవ్వడానికి పెద్ద పెద్ద వస్తువులేవీ లేనప్పటికీ మనకు అందుబాటులో ఉన్నదే, మనకు సాధ్యమైనదే ఇవ్వాలి. ఇది చిన్న వస్తువు కదా, దీన్ని కానుకగా ఎలా ఇస్తామని భావించి ఇవ్వకుండా ఉండకూడదు.

ఇవ్వడానికి అసలేమీ లేకపోతే, చిరునవ్వుతో వార్ని పలకరించడం, ఆప్యాయతతో కలుసుకోవడం కూడా సత్ప్రవర్తనలోని ఒక అంశమే. కానుకలు ఇచ్చిపుచ్చుకోవడం వల్ల కలిగే ప్రేమాభిమానాలే ఆప్యాయంగా, చిరునవ్వుతో కలుసుకోవడం వల్ల కూడా జన్మిస్తాయి. దీని వల్ల పరస్పర ప్రేమాభిమానాలు వృద్ధిచెందుతాయి. ఎంత పేదవారైనప్పటికీ ఎప్పుడో ఒకప్పుడు ఇంట్లో మాంసం కూర వండుకోకుండా ఉండరుకదా! అప్పుడే కాస్త పులుసు ఎక్కువగా పెట్టి పొరుగువారికి పంపుతూ ఉండాలి.

ఈ విషయం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు కేవలం ఉదాహరణ కోసం మాత్రమే చెప్పారు. కాని ఎవరి శక్తి మేరకు వారు ఇతరులతో సత్ప్రవర్తన, ఉపకార వైఖరి కలిగి ఉండాలన్నది దైవ ప్రవక్త వారి అసలు ఉద్దేశ్యం.

■ హజ్రత్ జాబిర్ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈ విధంగా ఉపదేశించారు:

"మీరు సత్ప్రవర్తనకు సంబంధించిన ఏ విధానాన్నీ అల్పమైనదిగా భావించకండి. మీరు మీ సోదరుణ్ని చిరునవ్వుతో కలుసుకోవడం కూడా సత్ప్రవర్తనలోని ఒక భాగమే. మీరు చేదుకున్న బొక్కెన నుండి కొన్ని నీళ్ళు మీ సోదరుని పాత్రలో పోయడం కూడా సత్ప్రవర్తనే." (తిర్మిజీ)

దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు

లఖద్ కాన లకుమ్ ఫీ రసూలిల్లాహి ఉస్వతున్ హసనహ

దైవ ప్రవక్త (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్) గారిలో మీ కొరకు ఉత్తమ నిదర్శనం ఉంది.

అలైహి వసల్లం గారి జీవితాన్ని రెండు భాగాలుగా విభజించవచ్చు. (1) మక్కాలో గడిపిన పవిత్ర జీవితం. (బాల్యం నుండి 53 సంవత్సరాల వయసు వరకు)

(2) మదీనాలో గడిపిన పవిత్ర జీవితం. (10 సంవత్సరాలు).

మక్కాలో గడిపిన కాలాన్ని మళ్ళీ మూడు భాగాలుగా మనం విభజించవచ్చు. (1) బాల్యం, (2) యవ్వనం, (3) ప్రవక్తగా నియమింపబడిన నాటినుండి మదీనాకు వలస వెళ్ళేంతవరకు వారు అక్కడ గడిపిన కాలం.

బాల్యం నుండే వారి ఉత్తమ నైతికతలను, వారి ఆదర్శ జీవనాన్ని చూసి మక్కా వాసులంతా వారిని ఎంతగానో ఆదరించేవారు. వారి నీతి–నిజాయితీలకు ముగ్ధులై వారికి "సాదిఖ్" అని "అమీన్" అని బిరుదులతో సత్కరించారు. వారిలో పరస్పర వివాదాలు చోటుచేసుకుంటే వాటి పరిష్కారానికి అందరూ వారినే సంప్రదించేవారు. ఒక్క మాటలో చెప్పాలంటే మీలో మచ్చలేనివాడు ఎవరు? అని ఆనాటి మక్కావాసులని ప్రశ్నిస్తే ఏకకంఠంగా వచ్చే సమాధానము "అబ్దుల్లాహ్ కుమారుడు ముహమ్మద్".

40 సంవత్సరాల వరకు అందరి ఆదరాభిమానాలను అందుకున్న ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఏనాడైతే ప్రవక్తగా నియమింపబడ్డారో, దేవుని ఆజ్ఞతో ఏకేశ్వరనాదము వినిపించారో బహుదైవారాధకులైన మక్కా వాసుల ఆగ్రహాన్ని, ద్వేషాన్ని, విరోధాన్ని చవిచూశారు, 13 సంవత్సరాల వరకు చూస్తూనేవచ్చారు. స్వగ్రామాన్ని వారి పాలిట నరకంగా మార్చి, ప్రతీ రోజు ఒక కొత్త భూకంపాన్ని సృష్టించి మక్కాలో వారి జీవితాన్ని దుర్భరంగా మార్చి నానా హింసలు పెట్టినా దేవుని ఆజ్ఞ లేనందున అక్కడి నుండి వలసపోకుండా వారి మూర్ఖత్వపు కెరటాలను కొండ లాంటి తమ అసమాన్య సహనముతో భరిస్తూ వచ్చారు. చివరకు దేవుని ఆజ్ఞతో తమ స్వగ్రామమైన మక్కా ను వీడి మదీనా కు వలసపోయారు.

మక్కా జీవితపు ఈ మూడు దశలను మనం దాదాపు రెండున్నర సంవత్సరాల సుదీర్ఘ కాలంలో వెలువడిన సంచికల్లో క్లుప్తంగా చూశాము. ఇక నుండి వెలువడే సంచికల్లో ఇన్‌షాల్లాహ్ మదీనా లో గడిపిన 10 సంవత్సరాల ఆదర్శ జీవితాన్ని చూద్దాం.

మదీనా లో గడిపిన పవిత్ర జీవితాన్ని కూడా మూడు దశలుగా మనం విభజించవచ్చు. (1) మదీనా లో గడిపిన తొలి 6 సంవత్సరాలు. ఇందులో ఒకవైపు నుండి మక్కా కు చెందిన బహుదైవారాధకులు, మరోవైపు నుండి మదీనా కు చెందిన యూదులు, క్రైస్తవులు బహిరంగంగా, మునాఫిఖ్‌లు (కపట విశ్వాసులు) అంతర్గతంగా ఇస్లాం మరియు ముస్లింల పై చేసిన దాడులను, సృష్టించిన అవరోధాలను ఎదురుకుంటూ, ప్రవక్త మహనీయులను (నవూజుబిల్లాహ్) హతమార్చాలని లేదా ముస్లింలకు ప్రాణ నష్టం కలిగించాలని రచించిన వన్నాగాలు, వ్యూహాలను ఎదురుకుంటూ, ఓ అల్లాహ్ ! ఎప్పుడు ఈ కష్టాలు గట్టెక్కుతాయి అని దీనంగా అర్థిస్తూ, సుఖశాంతులతో కూడిన మంచి రోజుల కోసం పడిగాపులుగాస్తూ, అదే తరుణంలో దౌర్జన్యపరులకు వ్యతిరేకంగా 'జిహాద్' చేసేందుకు అల్లాహ్ నుండి అనుమతిని పొంది ఆ దుర్మార్గులతో పోరాడుతూ గడిపిన దశ ఇది.

(2) మదీనాకు వలస వెళ్ళిన 6వ ఏట నుండి 8వ ఏట మధ్య దశ. అంటే ముస్లింల ప్రతిచర్యకు నిలువలేక దుర్మార్గులందరూ సంధికి వచ్చిన దశ.

(3) 8 నుండి 11వ ఏట మధ్య దశ. సంధిని ఉల్లంఘించిన మక్కా ముష్రిక్‌లను జయించి, దుర్మార్గుల వెన్ను విరిచి, యావత్తు అరబులో శాంతి వాతావర్ణాన్ని నెలకొలివి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు తమ అనుచర సమూహానికి ప్రశాంతంగా ఇస్లాం ధర్మము బోధించడంలో నిమగ్నమై ఉన్న చివరి దశ.

ముందుగా మదీనా లో గడిపిన జీవితపు తొలిదశను వివరంగా చూద్దాం. (పైగామ్ ఎ హిదాయత్ టీమ్)

మదీనా వారి ఎదురు చూపులు

మక్కా నుండి ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లమ్ గారు బయలు దేరిన సంగతి మదీనా వారికి తెలిసిపోయింది. వారు ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లమ్ గారి రాక కోసం కళ్ళలో ఒత్తులు పెట్టుకుని చూడసాగారు. అందరి ఇళ్ళలో పండగ వాతావరణమే. వారు ఉదయాన్నే నమాజు చదివి, జనావాసం నుండి బయటకు వచ్చి మక్కా నుండి వచ్చే దారి వైపు చూస్తూ ఉండిపోయేవారు. సూర్యుడు పైకి వచ్చేవరకు వేచి చూసి, ప్రయాణికులు కనిపించకపోయేసరికి తిరిగి వెళ్ళిపోయేవారు.

ఒక రోజు వాళ్ళు వేచి చూసి వెళ్ళిన తరువాత ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారు, వారి తోటి ప్రయాణికులు అక్కడకు చేరారు. రోజూ, మదీనా వారి ఆత్రుత, ఆసక్తి గమనించే ఒక యూదుడు, మొట్టమొదటి సారిగా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం గారిని, ప్రయాణికులను చూసి ఒక కొండ పైకి ఎక్కి, "ఓ మదీనా వాసులారా! మీరు ఎవరి కోసమైతే ఎదురు చూస్తున్నారో, వారు వచ్చేసారు" అని అరిచాడు. అది విన్న మదీనా వారు సంతోషం ఆపుకోలేక పరిగెత్తుకుంటూ వచ్చారు. పెద్దలను చూసి పిల్లలు కూడా ఆనందంతో గీతాలు పాడుతూ పరుగులు తీసారు. వారి గీతాలు చాలా ప్రసిద్ధి చెందినవి. వాటిలో కొన్ని ఇవి:

"తలఅల్ బద్రు అలైనా మిన్ సనియ్యాతిల్ వదాయి
వజబష్ షుక్రు అలైనా మా దఆ లిల్లాహి దాయిన్
అయ్యుహల్ మబ్ఊసు ఫీనా జిత్త బిల్ అంరిల్ ముతాయి."

అంటే, "సెలవు కొండల" పై నుండి మా పై పూర్ణ చంద్రుడు ఉదయించాడు. ఆ అనుగ్రహాన్ని (ప్రవక్తని) గౌరవించడం మా విధి, ఎప్పటివరకైతే అల్లాహ్‌తో ప్రార్థన చేసేవారు ఉంటారో, ఓ మా మధ్యకు పంపబడిన ప్రవక్తా! మీరు తీసుకువచ్చిన ధర్మాన్ని పాటించడం మా కర్తవ్యం.

కుబాలో దివ్యమైన భాగ్యం

ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారు మదీనాలో మొట్టమొదటి సారిగా 'బనీ ఉమర్ బిన్ ఔఫ్' వారు ఉండే 'కుబా' అనే ప్రదేశంలో బస చేసారు. ఈ ప్రదేశం జనావాసాలకు దూరంగా ఉండేది. ఇక్కడే ఉండి కలవాలనుకున్నవారికి కలిసే అవకాశాన్ని ఇచ్చారు. ఇక్కడే ఒక మసీదు కూడా కట్టించారు. ఇక్కడ ఉన్నప్పుడే హజ్రత్ అలీ రజియల్లాహుఅన్హు కూడా వచ్చి కలిసారు. ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారు ఇక్కడ 14 రోజులు ఉన్న తరువాత జనావాసంలోకి వేళ్ళారు. "బనూ సలీమ్" అనే బస్తీకు చేరేసరికి మధ్యాహ్న నమయం అయ్యింది. అక్కడ ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారు ఇస్లాంలోని మొట్టమొదటి 'జుమా' నమాజు, 100 మంది ముస్లింలతో చదివించారు. ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లమ్ గారి ఆజ్ఞ ప్రకారం మదీనాలో జుమ్మా ఇంతకు ముందు నుంచే హజ్రత్ అబూ ఉమామా రజియల్లాహుఅన్హు గారు చదివిస్తున్నారు. దీనిని మొదటి జుమ్మా ఎందుకంటారంటే ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లమ్ గారి నాయకత్వంలో మొదటి సారిగా చదవబడింది.

జుమా – మొదటి ఉపన్యాసం

ఇస్లాంలోని ఈ మొదటి ఉపన్యాసం ఎంతో ప్రాధాన్యమైనది. ఈ ఉపన్యాసములో అల్లాహ్ ను స్థుతించిన తరువాత ఇస్లాం యొక్క మౌలిక విషయాలను వివరించారు మరియు విగ్రహారాధకులకు తనకు ఎటువంటి సంబంధం లేదని వివరించారు. "అజ్ఞానం అనే చీకటిలో వెలుగుకై, అల్లాహ్, తనను ఒక వెలుగు కిరణాన్ని చేసి పంపించాడు" అని అన్నారు.

"ఎవరైతే అల్లాహ్ మరియు అల్లాహ్ యొక్క రసూల్ సల్లల్లాహుఅలైహివసల్లమ్ యొక్క ప్రవచనాలను ఆచరించారో వారు ఉత్తీర్ణులు మరియు ఎవరైతే ఆచరించలేదో వారు విఫలమౌతారు" అని ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లమ్ గారు అన్నారు. ఇంకా తన ఉపన్యాసంలో మరణాంతర జీవితం, అల్లాహ్ యొక్క భయభక్తులను, పరలోక వాంఛను, చేసే ప్రతీ పని ఇఖ్‌లాస్‌తో (అంటే కేవలం అల్లాహ్ కోసం) చేయడం వంటివి మళ్ళీ మళ్ళీ గుర్తు పెట్టుకోవలసిందిగా కోరారు. ఇది ఇస్లాంలో మొట్ట మొదటి జుమా మరియు మదీనాలో ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లమ్ గారి మొదటి ఉపన్యాసం. ఈ ఉపన్యాసం పెద్ద పుస్తకాలలో చదవాల్సిన మరియు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే, పదమూడు సంవత్సరాలు ఇస్లాంలోకి ఆహ్వానించాక, కష్టాలను అనుభవించాక కూడా తనను ప్రేమించి, అనుసరించే వారి ముందు కూడా మక్కా విగ్రహారాధకుల గురించి ఒక్క మాట కూడా అనలేదు. అల్లాహు అక్బర్! మన ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లమ్ గారికి ఎంత నిగ్రహమో!

మూడవ భాగం:

ఇదిగోండి జవాబు

(ఆర్.ఎస్.ఎస్ అధికారిక మ్యాగ్‌జీన్ "ఆర్గనైజర్స్" మార్చ్ ఒకటవ తేదీన వెలువడిన సంచికలో ముస్లింల పేరిట ఇవ్వబడిన 10 ప్రశ్నలలో మూడవ ప్రశ్నకు సమాధానం)

డాక్టర్ ప్రమోద్ పాఠక్ గారి మూడవ ప్రశ్న ఏమిటంటే: "మీరు రాముడు, కృష్ణుడు, మహావీర్, బుద్ధుడు, సిఖ్ గురువులు, ఇతర ధర్మాల ప్రముఖులను దేవుళ్లుగా లేదా దేవుని ప్రవక్తలుగా విశ్వసిస్తారా?"

జ: "ఏకదైవారాధన" ఇది ఇస్లాం ధర్మము బోధించే మౌలిక విశ్వాసాలలో ప్రప్రధమమైనది. ఇస్లాం ధర్మము ప్రకారం దేవుడు ఒక్కడే. ఆ ఒక్కడే యావత్తు సృష్టికి మూల కారకుడు, ఆయనే అందరినీ సృష్టించాడు. అతనితో సమానుడు, పోలినవాడు ఎవ్వడూ లేడు. ఆయనే పూజింపదగినవాడు, ఆయన తప్ప ఈ సృష్టిలో ఎవర్రూ ఆరాధింపదగిన వారు లేరు. దివ్య ఖురాన్ లో ఆ ఏకేశ్వరుని గురించి ఈ విధంగా వర్ణించడం జరిగింది:

"(వారితో ఇలా) చెప్పండి: 'అల్లాహ్' ఆయన ఒక్కడు, ఎవరి అక్కర లేనివాడు, ఆయన ఎవరినీ కనలేదు, ఆయన్ను కన్నవారు ఎవరూ లేరు, ఆయనతో సరిసమానులు, పోల్చదగినవారు ఎవ్వరూ లేరు." (112: 1–4)

కాబట్టి ముస్లింలు రాముడు, కృష్ణుడు, మహావీర్, బుద్ధుడు అలాగే సిఖ్ గురువులను దేవునిగా భావించరు. వీరే కాదు చివరికి ముహమ్మద్ ప్రవక్తను కూడా వారు ఓ ప్రవకాగానే చూస్తారు గాని వారిని దేవునిగా లేదా దేవునితో సమానుడిగా ముమ్మాటికీ భావించరు. ఎందుకంటే వీరందరి గురించి వివిధ గ్రంధాలలో వ్రాయబడిన విషయాలను చూస్తే వారు మానవులేనని చాలా స్పష్టంగా అవగతమౌతుంది. వీరికి తల్లిదండ్రులు, భార్యా పిల్లలు ఉన్నారు, మానవ సహజ గుణాలు, అవసరాలు వారికి కూడా ఉండేవి. ఒక విషయం మనం గమనించినట్లైతే ఈ ప్రముఖులలో ఏ ఒక్కరూ తాము దేవుళ్ళమని ఎన్నడూ ప్రకటించ లేదు. అందరూ దేవుడు ఒక్కడేనని, ఆయన్నే ఆరాధించాలని బోధించారు. వివిధ ధర్మాలు ఉనికిలోకి వచ్చిన కాలాల ప్రకారంగా మనం చూసినట్లయితే ఇస్లాం ధర్మానికి చాలా దగ్గరైన ధర్మము క్రైస్తవ ధర్మము. ముహమ్మద్ ప్రవక్త గారి కంటే 570 సంవత్సరాల ముందు హజ్రత్ ఈసా (ఏసు) అలైహిస్సలాం గారు జన్మించారు. వారు బోధించిన విషయాలను మనం నేటి బైబిల్ లో చూసినట్లైతే ఇలా ఉంటాయి: మార్కు సువార్త 10: 18 లో ఇలా ఉంటుంది: యేసు– "నన్ను

సత్పురుషుడని ఏల చెప్పుచున్నావు? దేవుడొక్కడే గాని మరి ఎవ్వడును సత్పురుషుడు కాడు. అల్లాగే: తండ్రి నా కంటే గొప్పవాడు అని జాన్: 14: 28 లో ఉంటుంది. అదేవిధంగా శాస్త్రులలో ఒకడు ఆజ్ఞలన్నిటిలో ప్రధానమైన ఆజ్ఞ ఏమిటని ఏసు వారిని ప్రశ్నించగా వారు "ఓ ఇశ్రాయేలూ, వినుము, మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు." "నీవు నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణ బలముతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమించవలెనన్నది ప్రధానమైన ఆజ్ఞ" అని తెలిపినట్లు మార్కు: 12: 28–30 వచనాలలో ఉంటుంది. అలాగే "నా అంతట నేను ఏమియు చేయలేను, నేను వినునట్లుగా తీర్పు తీర్చుచున్నాను, నన్ను పంపిన వాని చిత్తప్రకారమే చేయగోరుదును గాని, నా యిష్ట ప్రకారము చేయగోరను" అని జాన్: 5: 30 లో మనకు కనిపిస్తుంది. అలాగే జాన్: 20: 17 లో ఏసు వారి మాటలు ఈ విధముగా వ్రాయబడ్డాయి: "యేసు ఆమెతో నేను ఇంకను తండ్రి యొద్దకు ఎక్కి పోలేదు గనుక నన్ను ముట్టుకోవద్దు, అయితే నా సహోదరుల యొద్దకు వెళ్ళి – నా తండ్రియు మీ తండ్రియు, నా దేవుడును మీ దేవుడునైన వాని యొద్దకు ఎక్కి పోవుచున్నానని వారితో చెప్పుమనెను". ఈ వచనాల ద్వారా ఒక వైపు ఏసు (హజ్రత్ ఈసా అలైహిస్సలాం) ఏక దైవారాధన వైపునకు ప్రజల్ని ఆహ్వానించినట్లు తెలుస్తుంటే మరో వైపు తాను దేవుడు కాదని స్పష్టంగా తెలిపినట్లు, మనకూ, ఆయకూ ఆ ప్రభువే దేవుడని వారు బోధించినట్లు తెలుస్తుంది. అలాగే వారి కంటే ముందు వచ్చిన ప్రముఖులు, ప్రవక్తలు కూడా ఇదే సందేశాన్ని బోధించినట్లు ఖురాన్, బైబిల్ మరియు ఇతర ధార్మిక గ్రంధాల అధ్యాయనం ద్వారా మనకు తెలుస్తుంది.

ఇక కొన్ని శతాబ్దాల క్రితమే మన భారత దేశంలో ఉనికిలోకి వచ్చిన సిఖ్, తదితర ధర్మాలను తీసుకుంటే వాటి ప్రముఖులు, బోధకులు కూడా ఇదే విషయాన్ని (అంటే వారు స్వయంగా దేవుళ్ళు కాదని, అందరి దేవుడు ఒక్కడేనని) బోధించినట్లు తెలుస్తోంది. సిఖ్ ధర్మాన్ని స్థాపించిన గురునానక్ గారు ఏమని విశ్వసించేవారు? వారు ఏమి బోధించారు? అని మనం వివరాలలోకి వెళితే సిఖ్ మత విద్వాంసులు సర్దార్ తారా సింగ్ బేడీ "బాబా నానక్ హయాత్ వ జప్ జీ" అనే పుస్తకపు 103వ పేజీలో ఇలా వ్రాస్తున్నారు: అయన సజీవుడు, నిత్యుడు, అనంతుడు. అణువణువు లో అతని మహిమ కనబడుతోంది. అయనే సకల చరాచర సృష్టికి మూలకారకుడు, సృష్టిరాసులన్నిటి నుండి వేరుగా, విడిగా, ఉంటాడు, అతడు జన్మమరణాలకు అతీతుడు, ప్రపంచమంతా అతనిపైనే ఆధారపడి ఉంది, అతడు మాత్రం నిరాధారుడు. అతడు తనంతట తానే ఉన్నాడు. ఈ విషయాలని ఒక పరిపూర్ణ మార్గదర్శకుడు మాత్రమే గ్రహించగలడు.

వీటన్నిటి ద్వారా మనం గ్రహించిన విషయాలు రెండు. (1) మీరు ప్రస్తావించిన వివిధ మతాల ప్రముఖులు ఎవ్వరూ తాము దేవుళ్ళమని బోధించలేదు. (2) అందరి దేవుడు ఒక్కడే అన్నది వారందరి బోధన. కాబట్టి వారిని దేవుళ్లుగా భావించడం అనేది అవివేకం. ఒక ముస్లిం అటువంటి అవివేకానికి పాల్పడడు.

ఇక వార్ని ప్రవక్తలుగా నమ్ముతారా? అని అంటే యేసు (హజ్రత్ ఈసా అలైహిస్సలాం)

తప్ప ఆ ప్రముఖులలో ఎవ్వరూ తాము ప్రవక్తలమని కూడా తెలుపలేదు. హిందువులు అయితే అవతార సిద్ధాంతాన్ని విశ్వసిస్తారు. అంటే దేవుడే వివిధ రూపాల్లో ప్రత్యక్షమౌతుంటా డన్నది వారి అభిప్రాయం. దీని ప్రకారం వారు ఆరాధించే దైవాలన్నీ వాస్తవానికి దేవుని వేరు వేరు రూపాలు. ఈ సిద్ధాంతం ప్రకారం వారు ప్రవక్తల వలే లోకులకు దేవుని ఆరాధన వైపునకు పిలుపునిచ్చేందుకు వచ్చిన వారు కాదు. వారే స్వయంగా ఆరాధనకు అర్హులు. మరి, హిందువులే వారిని ప్రవక్తలుగా విశ్వసించనపుడు ఇతరులు వారిని ప్రవక్తలుగా చేసుకోవడంలో ఏమైనా అర్థం ఉంటుందా?

ప్రవక్తల విషయంలో ముస్లింల దృక్పదం చాలా స్పష్టమైంది. వారి విశ్వాసము ఏమిటంటే అల్లాహ్ తఆలా దివ్య ఖురాన్ లో పేర్కొన్నట్లు "వ ఇమ్ మిన్ ఉమ్మతిన్ ఇల్లా ఖలా ఫీహి నజీర్" (అల్ ఫాతిర్: 24) ప్రతీ ప్రాంతములోనూ దేవుని ప్రవక్తలు వచ్చారు. కానీ పేరు పేరున వారందరి ప్రస్తావన దివ్య ఖురాన్ లో లేదు. మరి ఏ ప్రవక్తల ప్రస్తావన అయితే ఖురాన్ లో వచ్చిందో వారందరినీ ప్రవక్తలుగా ముస్లింలు తప్పక విశ్వసిస్తారు. వారిని ప్రవక్తగా విశ్వసించనివాడు ముస్లిం కాజాలడు. ఇక ఇతర ప్రవక్తల ప్రస్తావన రాకపోయినా, వారు ఎవరో, వారి వివరాలు ఏమిటో తెలియకపోయినా వారిని దేవుని ప్రవక్తలని విశ్వసిస్తారు. అయితే చరిత్రలో నిలిచిన ప్రముఖులు, ఇతర మతపెద్దల గురించి ఖురాన్ మరియు ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బోధనల్లో ఎటువంటి కచ్చిత సమాచారము లేనందున 'వీరే దేవుడు పంపిన ఆ మిగతా ప్రవక్తలు' అని తమంట తామే ఘోషించలేరు. ఎవరైనా వార్ని ప్రవకతలని ఘోషిస్తే ఎటువంటి ఆధారము లేనందున వారి మాటలను విశ్వసించడం కాదు కదా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు కూడా.

ఇక్కడ ఒక విషయం గమనార్హం. అదేమిటంటే స్పష్టమైన ఆధారాలు లేనందున మేము ఎలాగైతే వార్ని ప్రవక్తలనేందుకు వెనకాడుతున్నామో అలాగే వారు ముమ్మాటికీ ప్రవక్తలు కాజాలరు అని అనేందుకు కూడా సాహసించలేము. ఎందుకంటే గురునానక్ మరియు ఇతర సిఖ్ గురువుల తప్ప మిగిలిన వారి గురించి అలా తేల్చి చెప్పడానికి కూడా మా వద్ద ఎటువంటి ఆధారము లేదు. అలాగే ప్రతి ప్రాంతములోనూ అక్కడి ప్రాంతీయ భాషను నేర్పి దేవుడు తన ప్రవక్తలను పంపినట్లు ఖురాన్ చెబుతోంది కాబట్టి, వీరు మన దేశానికి వచ్చిన ప్రవక్తలై ఉండొచ్చు, కాల క్రమేణా వారి బోధనలు, గ్రంధాలు అంతరించిపోయి లేదా వాటిలో మార్పులు, చేర్పులు సంభవించి ఉండొచ్చు. అందుకే ముస్లింలు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కంటే ముందు వచ్చిన పుణ్యాత్ములు, ప్రముఖులు అందరినీ గౌరవిస్తారు. వారి గ్రంధాలుగా భావించబడే వాటన్నిటినీ కూడా గౌరవిస్తారు. ఎందుకంటే వారు ఎలాగైతే ప్రవక్తలై ఉండే ఆస్కారము ఉందో అలాగే అవి కూడా దేవుడు అవతరింప జేసిన సహీఫాలు అయి ఉండే ఆస్కారము ఉంది. దీనికి తోడుగా ఈ గ్రంధాలలో దేవుని ఏకత్వమును గూర్చి, అంతిమ దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం

గారిని గూర్చి ఎన్నో లేఖనాలు ఉండడం ఈ సందేహానికి మరింత బలాన్ని చేకూరుస్తుంది. బాధాకరమైన విషయమేమిటంటే ఈ రోజు మన హిందూ సోదరులు వారు విశ్వసించే గ్రంధాలకు దూరంగా ఉంచబడ్డారు. వారే గానుకు వాటిని చదివి ఉంటే ముస్లింలకు, వారికి మధ్యనున్న దూరము అంతరించి ఉండేది. ప్రవక్త గారి రెండు పేర్లలో 'అహ్మద్' అనే పేరు ఇంచు మించు అలాగే (కేవలం ఒత్తులు–పొల్లుల తేడాతో), ముహమ్మద్ అనే పేరు అక్షరం తేడా లేకుండా అలాగే వారి గ్రంధాలలో ఉంది అంటే మన హిందూ సోదరులు బహుశా ఆశ్చర్యానికి గురి కావొచ్చు. యజుర్వేదం 31: 18 లో ఈ విధంగా ఉంది: జ్ఞాన సంపన్నుడైన అహమత్ (అహ్మద్) మహోన్నతుడు, సూర్యునిలా ప్రకాశించి చీకటిని పారద్రోలేవాడు, ఆయనను తెలుసుకోవడం ద్వారానే మరణాన్ని గెలవగలం. ఇది తప్ప ముక్తికి మరో మార్గం లేదు. అలాగే ఋగ్వేదం: 8: 6: 10 లో ఇలా ఉంది: అహ్మద్ అందరికంటే ముందు బలిచ్చి సూర్యుని వలే ప్రకాశించాడు.

భవిష్య పురాణం: ప్రతిసర్గ పర్వం–3: ఆద్యాయం: 3 శ్లోకాలు 5–9 వరకు ఇలా ఉంటాయి:

ఏతస్ మిన్నంతరే మ్లేఛ ఆచార్వేణ
సమన్వితః
ముహమ్మద ఇతిఖ్యాతః శిష్య శాఖా
సమన్వితః
స ృవశ్చైవ మహా దేవం మరుస్థల
నివాసం

మ్లేఛుడు, పరదేశస్తుడైన ఒక ఆచార్యుడు ఉద్భవిస్తాడు. అతనికి ఎంతో మంది శిష్యులు ఉంటారు. ఆయన ముహమ్మద్ అని పేరొందుతారు. ఆ మహానుభావుడు మరుస్థల నివాసి (అంటే యడారి ప్రాంతానికి చెందినవారు అని అర్థం).

వీటన్నిటిని చూశాక ఈ గ్రంధాలు ఒకప్పుడు దేవునిచే అవతరించబడి ఉండొచ్చు, ఆ తరువాత అవి మార్పులు చేర్పులకు గురైఉండొచ్చు (అంటే అంటురానితనం, పెద్ద జాతి, చిన్నజాతి, బహుదైవారాధన లాంటి ఆయుక్తమైన విషయాలు కల్పించబడి ఉండొచ్చు), అందుకే ఒక ముస్లిం ఈ గ్రంధాలని, ఈ గ్రంధాలలో ప్రస్తావించబడిన పుణ్యాత్ములని హృదయపూర్వకంగా గౌరవిస్తాడు.

ఇకపోతే అంతిమ దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తరువాత ఉనికిలోకి వచ్చిన మతాలు, వాటిని స్థాపించినావారు, ఆ మతాలకు సంబంధించిన గ్రంధాలు ఇవి కూడా అల్లాహ్ యే అవతరింపజేసి ఉండొచ్చు అని అనేందుకు ఆస్కారము లేదు. ఎందుకంటే వారే స్వయంగా ఇవి వారి ప్రముఖులచే వ్రాయబడినవని, అవతరించబడినవి కావని చెబుతారు. మరియు అంతిమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై అంతిమ దైవ గ్రంధమైన దివ్య ఖురాన్ అవతరించిన తరువాత ఇక ఏ ఇతర గ్రంధము దేవుని తరుపునుండి అవతరించదు. కాబట్టి ఇవి దైవ గ్రంధాలు కావు, వాటి రచయితలు ప్రవక్తలూ కారు. అయినప్పటికీ ముస్లింలకు ఇస్లాం ధర్మము ఆదేశించేదేమిటంటే "ఒక ముస్లిం సాటి మనుషుల మనోభావాలు దెబ్బతీయకుండా వారిని, వారి ధర్మాన్ని, వారి ప్రముఖులని అందరినీ గౌరవించాలి. వారిని దూషించడం, కించపరచడం ఎంతమాత్రము సబబు కాదు. చూడండి ఖురాన్: సూరే అన్

ఆమ్: 108).

సారాంశము ఏమిటంటే కొన్ని ధార్మిక గ్రంధాలను, అందులోని ప్రముఖులను ఒకప్పుడు ఆలాహ్ చే అవతరించబడి, ఒక ప్రాంతానికి ప్రవక్తగా నియమింపబడి ఉండొచ్చు అని వారిని గౌరవిస్తాము, మరికొందరు వారు ప్రవక్తలు కాదని, వారి గ్రంధాలు స్వయంగా వారే రాసుకున్నవని తెలిసినప్పటికీ ఇస్లాం ఆదేశం ప్రకారం వారిని కూడా గౌరవిస్తాం. పాఠక్ గారు ! మీరు మత పెద్దలవరకు వెళ్లారు. అసలు అంత దూరం వెల్లఖరలేదు. ఇస్లాం ధర్మము రంగు, రూపం, ప్రాంతం, భాషా, జాతి వంటి వ్యత్యాసాలు చూపి ఒకరినొకరు ధూషించుకోవడాన్ని, అమర్యాద పర్చడాన్ని ఖండిస్తుంది. లా యస్ ఖర్ ఖౌమూన్ మిన్ ఖౌమిన్ (సూరే హుజ్రాత్: 11) అంటూ ముస్లింలకు దీనికి విరుద్ధంగా గెట్టి ఆదేశాలు ఇస్తోంది. మరి అలాంటి ధర్మము ఇతరులు పవిత్రంగా భావించే వాటిని ధూషించేందుకు, అవమానపరిచేందుకు ఎలా అనుమతిస్తుందని అనుకున్నారు?

ఇకపోతే మీరు ముస్లిం లీడర్లు తమ ప్రసంగాలలో హిందువుల ప్రముఖులను అవమానపరుస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం తరువాత మీరు చూసినట్లయితే అలాంటివారు ఒకరిద్దరు కూడా మీకు చాలా కష్టంగా దొరుకుతారు. ఎందుకంటే ఇస్లాం ధర్మానికి కట్టుబడి ఉన్నవారెవ్వరూ అలా చేయరు. మీరు ఆ ఒకరిద్దరిని చూసి ఇస్లాం ధర్మము గురించి అంచనా వేయాలనుకున్నారు. కానీ ఒక ధర్మాన్ని దాని యొక్క బోధనల్ని తెలుసుకోవాలంటే ఆ ధర్మానికి సంబంధించిన గ్రంధాలని చదవాలి లేదా కనీసం ఆ ధర్మాన్ని బోధించే విద్వాంసులని చూడాలి. ఇవాల్టి వరకు ఒక ముస్లిం మత పెద్ద, ఒక ముఫ్తీ, ఒక ఆలిమ్ ఇతర మతస్తులను, వారి ప్రముఖులను కించపరచినట్లు రికార్డు లేదు. ఉండదు కూడాను. ఇక మీరన్నట్లుగా ముస్లిం పొలిటికల్ లీడర్లలో ఎవరైనా అలా చేస్తే అది తప్పు అని అనడంలో మాకు ఎటువంటి సంకోచము లేదు.

చివరగా పాఠక్ గారితో మేము విజ్ఞప్తి చేసేదేమిటంటే మీరు కూడా మీ చంకలో ఉన్న వారిని ఓ చూపు చూస్తే బాగుంటుంది. మీ ధర్మాన్ని, ప్రముఖులని గూర్చి నోరు జారితే అది నేరంగా భావించే మీరు మరి ఇతర ధర్మాలను మీ సన్నిహితులు, మీ పార్టీకి చెందినవారు, మీతో నిత్యం కలిసిఉండే వారు, అదే వీ.హెచ్.పీ; బజ్రంగ్ దళ్; బీజేపీ; ఆర్.ఎస్.ఎస్; మరియు సంఘ్ పరివార్, వాటి క్రింద పనిచేసే ఇతర సంస్థల లీడర్లు (ఒకరిద్దరు కాదు, ఎంతో మంది) ఇస్లాం, ముస్లింలు, వారి పుణ్యస్థలాలు మొదలగు వాటి గురించి చాలా నీచంగా మాట్లాడుతుంటే వారిని మీరు ఎందుకు ఆపారు?, లేదా వాటిని ఖండించేందుకైనా మీరు ముందుకు ఎందుకు రారు? యూనిఫార్మ సివిల్ కోడ్ కావాలని కోర్టులు చుట్టూ తిరిగే మీరు నిజజీవితంలో యూనిఫార్మిటీ ఎందుకు మేంటేన్ చేయరు?

(మిగిలిన ప్రశ్నల సమాధానాలు వచ్చే సంచికలో ప్రచురితమౌతాయి. ఇన్‌షాల్లాహ్)

"సఫర్"

ఇస్లాం దృష్టిలో

ఇస్లామీయ నెలలలో రెండవ నెల "సఫరుల్ ముజఫర్" మొదలౌతోంది. ఈ నెలను గూర్చి ఇస్లాంకు మునుపు నుండే ప్రజల్లో పలు రకాల మూఢనమ్మకాలు ఉండేవి. ప్రజలు ఈ నెలను చాలా అరిష్టమైనదిగా భావించేవారు. ఇందులో ఆకాశాల నుండి శని విరుచుకు పడుతుందని నమ్మేవారు. అందుకనే ఈ నెలలో ఎటువంటి శుభకార్యాలు చేసేవారు కాదు. ఆ అజ్ఞాన కాలంలో వారు అటువంటి మూఢనమ్మకాలు కలిగిఉన్నారంటే అందులో ఆశ్చర్యమేమీ లేదు. కానీ ఇవాల్టి ఈ ఆధునిక యుగములో కూడా, కొందరు ఇటువంటి మూఢనమ్మకాలు కలిగి ఉన్నారంటే అది ఎంతో ఆశ్చర్యకరమైన విషయం. అందులో వారు ముస్లింలు కావడం దుఖించ దగిన విషయం. ఇవాళ కూడా కొందరు ముస్లింలు ఈ నెలను అరిష్టమైనదిగా, శనితో కూడినదిగా భావిస్తారు. వారి ప్రకారం ఈ నెలలో మొదలు పెట్టిన ఏ పనీ పూర్తి కాదు. పెళ్లి చేస్తే ఆ జంట సుఖంగా ఉండదు. వ్యాపారం మొదలు పెడితే అందులో కేవలం నష్టమే చూడాల్సి వస్తుంది..... మొదలగు...

గుర్తుంచుకోండి ! దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఆనాడే ఇటువంటి మూఢ నమ్మకాల్ని కొట్టిపారేశారు. మనకు మంచి జరిగినా, చెడు జరిగినా అది అల్లాహ్ నిర్ణయం ప్రకారమే జరుగుతుందని, అందులో రోజులకు, నెలలకు, ఘడియలకు ఎటువంటి ప్రమేయము లేదని, ఏ కాలాన్నీ, ఏ మాసాన్నీ, ఏ రోజునీ, ఏ వస్తువునీ అరిష్టమైనదిగా భావించరాదని, అపశకునంగా తలచరాదని ముస్లింలకు బోధించారు. దీనికి భిన్నంగా దేన్నైనా అరిష్టమైనదిగా చూడడం ఇస్లాంలో చాలా పెద్ద నేరమని, అది షిర్క్ (అంటే షిర్క్ యొక్క వివిధ రూపాలలో ఒకటి) అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు తెలిపారు.

అబూదావూద్ లోని ఓ ఉల్లేఖనం లో ఇలా ఉంది: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు మూడు సార్లు చాలా తాకీదుగా ఇలా చెప్పారు: "అత్ తియరతు షిర్కున్ అత్ తియరతు షిర్కున్ అత్ తియరతు షిర్కున్" (దేన్నైనా) అపశకునంగా చూడడం షిర్క్ (అల్లాహ్ కు సాటి కల్పించడం) (దేన్నైనా) అరిష్టమైనదిగా భావించడం షిర్క్, (దేన్నైనా) కలిసిరానిదని అనుకోవడం షిర్క్. (అబూదావూద్: 3910)

ముస్నదే అహ్మద్ కు చెందిన ఓ ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా అన్నారు: "దేన్నైనా అపశకునంగా భావించి ఏ వ్యక్తి అయితే తన పనిని నిలిపివేస్తాడో నిశ్చయంగా అతడు షిర్క్ చేశాడు." (ముస్నదే అహ్మద్: 2/220)

ఈ హదీసు ద్వారా అర్థమయ్యేది ఏమిటంటే సఫర్ నెల మొదలైందని (అదే కాదు ఇంకే నేలనైనా సరే) అది అరిష్టమైనదని, కలిసిరానిదని భావించి ఎవరైనా పెళ్లి లేదా ఇంకేమైనా శుభకార్యాలను వాయిదా వేసుకుంటే అతడు నిశ్చయంగా ఘోరాతి ఘోర పాపమైన షిర్క్ కు పూనుకున్నట్లే.

ధార్మిక విద్వాంసుల మధ్య ఇక్కడ స్వల్ప విభేదము ఏర్పడింది. కొందరు హదీసులో పేర్కొనబడిన షిర్క్ అది షిర్కే అక్బర్ (చాలా ఘోరమైన షిర్క్ అంటే అల్లాహ్ ఉనికిలో, లేదా ఆయన శక్తి సామర్థ్యాలలో ఇతరులను సాటికల్పించడం) అని అంటే, మరికొందరు దాన్ని షిర్కే అస్గర్ (చిన్నపాటి షిర్క్) అని అభిప్రాయ పడ్డారు. షిర్కే అక్బర్ అనడానికి కారణమేమిటంటే అతడు కేవలం అల్లాహ్ కు మాత్రమే కాకుండా వేరే వాటిలోనూ (నెలలు, మాసాలు, వస్తువులలోనూ) లాభనష్టాలు చేకూర్చే శక్తి ఉందని భావించాడు. ఇలా భావించడం నిశ్చయంగా షిర్కే అక్బర్ అవుతుంది. ఏమైనప్పటికీ షిర్క్ అది అస్గర్ అయినా అక్బర్ ఐనా అది ఇస్లాం లో చాలా ఘోరమైన అపరాధం. అల్లాహ్ మనల్ని దీని నుండి కాపాడు గాక. ఆమీన్...

ముస్లిం అనబడే ప్రతి ఒక్కడు తన హృదయ ఫలకముపై ముద్రించుకో వలసిన విషయం ఏమిటంటే అల్లాహ్ తఆలా దివ్య ఖురాన్ లో ఇలా సెలవిస్తున్నారు:

"భూమి మీద గానీ, లేదా స్వయంగా మీ మీద గానీ విరుచుకు పడే ఏ ఆపదైనా సరే ! మేము దాన్ని సంభవింపజేసే ముందే అది (ఎప్పుడో) పుస్తకంలో వ్రాసివేయబడి ఉంటుంది." (సూరే హదీద్: 57: 22) అంటే మీ కొరకు అల్లాహ్ ఏది రాసిపెట్టాడో అదే సంబావిస్తుంది. రోజులు, ఘడియలు, మాసాలు, వాస్తులు, శకునాలు వీటిలో మీకు లాభనష్టాలు తెచ్చిపెట్టే శక్తి, ప్రభావం ఎంత మాత్రం లేదు. కాబట్టి సఫర్ నెలలో పెళ్లి చేస్తే, మొహర్రం నెల తొలి పదిరోజుల్లో భార్యా భర్తలు కలిస్తే, ముహర్రంలో అత్తారింట్లో ఉంటే, శనివారం పని ప్రారంభిస్తే, పొద్దున్నే ఒకడి ముఖం చూస్తే, పని మీద బయలుదేరేటప్పుడు ఎక్కడికని భార్య అడిగితే, తమ్ముడు అన్న కంటే ఎత్తైన చోట ఇల్లు కట్టుకుంటే, తమ్ముడి ఇంట్లో నీళ్ళు, అన్న ఇంటి మీదగా ప్రవహిస్తే, ఇల్లు వాస్తు ప్రకారం కట్టించకపోతే కీడు జరుగుతుంది అని ఏవైతే ప్రజలలో ఇవాళ మూఢనమ్మకాలు ఉన్నాయో అందులో రవ్వంత వాస్తవం కూడా లేదు. ఒక వేళ వాటిలో కాస్తైనా వాస్తవం ఉండి ఉంటే అమెరికా, రష్యా లాంటి పెద్ద పెద్ద దేశాలు ఇవాళ ప్రగతి పదంలో ఉండేవికావు. వారు వందల అంతస్తులు కడతారు కానీ ఏనాడూ వాస్తును చూడరు, పెళ్లిళ్లు చేస్తారు కానీ ముహూర్తాలు లాంటివి ఏవీ పట్టించుకోరు, దేశ విదేశాల్లో వ్యాపారాలు చేస్తారు కానీ రోజులు, నెలలు, నక్షత్రాలు చూసుకోరు. మరి వారెందుకు మనకంటే మంచి స్థాయిలో ఉన్నారు? ఆలోచించండి !!!

ఇదే వాస్తవాన్ని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ విధంగా తెలిపారు:

ఓ విశ్వాసుల్లారా ! తెలుసుకోండి: మీకు మంచి చేయాలని ప్రపంచం మొత్తం ఏకమైనా మీకు దేవుడు రాసిపెట్టిన దాని కంటే ఒక్క రవ్వంత ఎక్కువ కూడా మంచిని చేకూర్చలేరు. అలాగే వారంతా మీకు కీడు చేయాలని ఏకమైనా అల్లాహ్ రాసిపెట్టిన దాని కంటే కాస్త ఎక్కువ కూడా హాని కలిగించలేరు.

ఇప్పటి వరకు మీరు అల్లాహ్ మరియు వారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి మాటలను చూశారు. మరి సఫర్ మాసాన్ని అరిష్టంగా భావించే వారి మాటలను కూడా చూద్దాం.

వారి పైకారణం సఫర్ నెల అరిష్టమైనది అనడానికి మొదటి సాక్ష్యం:

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు "ఎవరైతే సఫర్ నెల వెళ్లిపోయిందని నాకు శుభవార్త వినిపిస్తారో వారికి నేను స్వర్గపు శుభవార్తను వినిపిస్తాను" అని అన్నారు. దీన్ని బట్టి అది ఎంత అరిష్టమైన మాసమో, అది ముగిసిపోవాలని ప్రవక్త గారు ఎంత ఆతృతతో ఎదురు చూసేవారో మనకు అర్థమౌతుంది.

మాషాల్లాహ్ ! చాలా బాగుంది !! కానీ ఈ హదీసు ఏ గ్రంధంలో ఉందటా? బుఖారీ లోనా? ముస్లిం లోనా? ఈ విషయాన్ని ఏ సహాబీ ఉల్లేఖించారట? అబూ హురైరా ర.జి నా? అబూ సయీద్ ఖుద్రీ ర.జి నా? ప్రవక్త గారికి సఫర్ మాసము ముగిసిందని శుభవార్తను వినిపించి స్వర్గం కన్ఫార్మ్ చేసుకున్న సహాబా ఎంతమంది ఉన్నారంటా? వారి పేర్లు, వివరాలు ఏంటటా?

ప్రళయ దినం వరకు గడువిచ్చినా వీటికి సమాధానం లభించదు. ఎందుకంటే అసలు అలాంటి హదీసు ఉంటే కదా. ముల్లా అలీ ఖారీ రహ్మతుల్లాహి అలైహ్ గారు "అల్ మౌజూఆతుల్ కుబ్రా" లో ప్రజల నోటిలో తప్ప ఏ గ్రంధములోనూ కనబడని ఈ హదీసు అవాస్తవమని, కేవలం మానవ కల్పితమేనని నిర్ధారించారు. ఇమామ్ షౌకానీ రహ్మతుల్లాహి అలైహ్ "ఫవాయిదుల్ మజ్మూఅహ్" లో ఇమామ్ సన్‌ఆనీ మరియు అల్లామా ఇరాఖీ (వీరిద్దరూ ప్రముఖ హదీసు పండితులు) ఈ హదీసును "మౌజూ" అనగా కృత్రిమమైనది, స్వయంగా కల్పించుకున్నది అని ఘోషించినట్లు తెలిపారు. మరి ఈ మాటను ఎవరు అల్లారు? దీనివల్ల వారికి ప్రయోజనమేమిటి? వీటికి సమాధానం ఫతావా ఆలమ్‌గీర్ లో మనకు లభిస్తుంది. ఫతావా ఆలమ్‌గీర్ ప్రకారం ఆనాటి జోతిష్కులు సఫర్ మాసము మంచిది కాదని భావించేవారు. వారి మాట నిజమని నమ్మించడానికి వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పేరును వాడుకొని ఈ అబద్ధాన్ని సృష్టించి ప్రజల్లో వ్యాపింపజేశారు. బహుశా సఫర్ మాసము గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు సహీ హదీసుల్లో ఏమి తెలిపారో వారికి తెలియదు. ప్రవక్త గారు చాలా స్పష్టంగా ఇలా అన్నారు: "సఫర్ అరిష్టమైనదన్న భావన, ఉల్లూ (గుడ్లగూబ) వస్తే అపశకునము అన్న భావన అవాస్తవం" (బుఖారీ 5770)

రెండవ ఆధారం: ఈ నెలలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు అనారోగ్యానికి గురికావడం.

వారి ప్రకారం ఈ నెల మొదటి 13 రోజులు చాలా అరిష్టమైనవి. ఇందులో ప్రవక్త గారు అనారోగ్యానికి గురయ్యారు. ఈ 13 రోజుల్లో ఆకాశం నుండి శని విరుచుకుపడుతుంది, అందుకే వీటిని "తేరా తేజీ" అంటారు. వీటిలో ఊడిపడే శని ప్రభావం నుండి బయటపడాలంటే 13వ తేదీ రాత్రి నిద్రపోయేటప్పుడు తల దగ్గర గుడ్లు, నిమ్మకాయలు పెట్టుకొని నిద్రపోవాలి. అప్పుడు ఆ శని ప్రభావం వాటిలోకి వెళ్లిపోతుంది. ఉదయాన్నే వాటిని పేదవారికి దానం చేసేస్తే సరిపోతుంది.

ఈ మాటలు విన్న వెంటనే ఒక సాధారణ వ్యక్తి నిజమా? చాలా థాంక్స్. బాగా ఉపయోగ పడే విషయాలు చెప్పారు అని అనవచ్చు. కానీ కొంచమైనా ధార్మిక పరిజ్ఞానం ఉన్నవాడు వీటిని వెంటనే తిరస్కరిస్తాడు. ఎందుకంటే ప్రవక్త గారు చనిపోవక ముందు 13 రోజులు అనారోగ్యానికి గురయ్యారు అన్న విషయం వాస్తవమే. కానీ ఆ 13 రోజులు సఫర్ నెల ప్రారంభంలో కాదే !! ప్రవక్త గారు 12 రబీయుల్ అవ్వల్ మధ్యాహ్నం (అంటే వారు పుట్టిన తేదీనే, వారు మదీనా కు వలస వెళ్ళిన తేదీనే) మరణించారు. దానికి ముందు 13 రోజులు, అంటే రబీయుల్ అవ్వల్ మొదటి రెండు వారాలు, సఫర్ నెల చివర్లో ఒక రెండు మూడు రోజులు అనారోగ్యంగా ఉన్నారు. సఫర్ మాసపు మొదటి 13 రోజులకు వారి అనారోగ్యానికి ఎటువంటి సంబంధమే లేదు. ఒక వేళ ఉందే అనుకుందాం. మీరు చెప్పినట్లే వారు ఆ 13 రోజులు అనారోగ్యానికి గురయ్యారనే అనుకుందాం. మరి ఇస్లాం ప్రకారం అనారోగ్యం అనేది శాపం కాదే, అది దేవుని అనుగ్రహం మరియు ఆయన కరుణకు నిదర్శనం అని ఇస్లాం బోధిస్తుంది. ఎవరినైతే అల్లాహ్ అనుగ్రహ దృష్టితో చూస్తాడో, వారిని అనారోగ్యం మరియు ఇతర ఇబ్బందులకు గురిచేస్తాడని, తద్వారా వారి పాపాలను క్షమిస్తాడని, వారి పుణ్యాలను అధికం చేస్తాడని, స్వర్గంలో వారి స్థానాన్ని ఇంకా పెంచుతాడని, అందుకే వ్యాధిని నోటికొచ్చినన్ని మాటలు అనకూడదని స్వయంగా ప్రవక్త గారే బోధించారు. (చూడండి: బుఖారీ: 5645; 5641; 5647; ముస్లిం: 2571; 2572; 2575). మరి అలాంటప్పుడు వారు అనారోగ్యానికి గురైన రోజులు అరిష్టమైనవిగా ఒక ముస్లిం ఎలా భావించగలడు? ఇక గుడ్లూ, నిమ్మకాయల విషయానికొస్తే అది అటు ఖురాన్ లోనూ ఇటు హదీసు లోనూ ఎక్కడా కనిపించదు. అంతే కాదు, అది ఖురాన్ బోధించిన విషయాలకు విరుద్ధమైనదని కళ్ళు మూసుకొని చెప్పొచ్చు. ఎందుకంటే మీరు చెప్పినట్లే ఒకవేళ వాటిలో శని ప్రవేశిస్తే వాటిని పారేయమని ఇస్లాం ఆదేశిస్తుందే గానీ, వాటిని పేదలకు ఇవ్వమని ఆదేశించదు. అల్లాహ్ దివ్య ఖురాన్ లో ఈ విధంగా ఆదేశిస్తున్నాడు: ఓ విశ్వాసులారా! మీరు సంపాదించిన దాని నుండి మరియు మేము మీ కొరకు భూమినుండి ఉత్పత్తి చేసిన వాటినుండి **మేలైన వాటినే** దేవుని మార్గంలో (దానధర్మాల్లో) ఖర్చుపెట్టండి. ఏ వస్తువులనైతే మీరు కండ్లు మూసుకునే గానీ తీసుకోరో. **అలాంటి చెడ్డ వస్తువులను ఇతరులపై ఖర్చు చేయడానికి** ఉద్దేశించకండి. (సూరే బఖరా: 2: 267) మీకు ఫ్రీ గా ఇచ్చినా మీరు తీసుకోడానికి ఇష్టపడనటువంటి వస్తువులని పేదలకు మీరు దానం చేసి పుణ్యాన్ని

ఆశించకండి అని "మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు దేవుని మార్గంలో ఖర్చు పెట్టనంత వరకు మీరు పుణ్యాత్ములు కాలేరు" అని సూరే ఆలే ఇమ్రాన్: 3: 92 లో ఇంత స్పష్టంగా చెప్పాక కూడా ఇటువంటి గుడ్లూ, నిమ్మకాయలు, పాపం పేదవాళ్ళకు దానం చేయమని ఇస్లాం బోధించింది అంటే ఎవడు నమ్ముతాడు.

తలా తోక లేనటువంటి వీరి మాటలకు జవాబులు ఇస్తూ ఈ వ్యాసాన్ని మరింత పొదగించే కన్నా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఓ పవిత్ర హదీసుతో దీన్ని ముగించడం మంచిదనిపిస్తోంది. ఎందుకంటే తెలివిగలవాడికి సైగ చాలంటారు, మరి ఇంత క్లుప్తంగా రాసిన తరువాత ఇక సఫర్ గురించి ప్రజల మధ్య ప్రాచుర్యంలో ఉన్న విషయాలు అన్నీ అవాస్తవాలేనని తెలుసుకోవడం ఒక ముస్లింకు కష్టమేమీ కాదని భావిస్తున్నాను. అల్లాహ్ మనందరికీ ఇస్లాం ధర్మాన్ని సరిగ్గా అర్థం చేసుకొని దానిపై ప్రవక్త గారు చూపిన రీతిలో నడిచే భాగ్యాన్ని ప్రసాదించుగాక. ఆమీన్....

ఓ ఆమూల్యమైన హదీసు: ఒక సారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారికి వారి ఉమ్మత్ (అనుచర సమాజాన్ని) చూపించి వారిలో 70,000 మందికి మాత్రం ఎటువంటి లెక్క చూడకుండానే స్వర్గంలోకి ప్రవేశము కల్పించబడుతుందని చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని ప్రవక్త గారు తమ సహాబాకు చెప్పి వారు ఎవరో చెప్పకుండానే (బహుశా ఏదో పనిబడి) ఇంట్లోకి వెళ్ళిపోయారు. వారి అనుచరులు మాత్రం ఆ మహానుభావులు ఎవరు? అని ఒకరినొకరు ప్రశ్నించుకొని ఫలానా వారు అయి ఉంటారని వారే అంచనాలు వేసుకోవడం ఆరంభించారు. ఈ విషయం ప్రవక్త గారికి తెలియగా వారు మళ్ళీ బయటకొచ్చి ఇలా అన్నారు: హుముల్లజీన లా యాస్తరిక్యూన్ (వారు తాయత్తులు వగేరా కోరనివారు) వలా యతతయ్యరూన్ (వేటినీ అరిష్టం, అపశకునం అని భావించనివారు) వలా యక్తవూన్ (వాతలు పెట్టించుకోనివారు) (అంటే ఆ కాలంలో కొన్ని వ్యాధులకి వాతలు పెట్టి చికిత్స చేసేవారు. అలాంటి వాటికి దూరంగా ఉండేవారని అర్థం) వ అలా రబ్బిహిమ్ యతవక్కలూన్ (వారి ప్రభువు పై పూర్తి విశ్వాసం కలవారు). (బుఖారీ: 5705; 6472; ముస్లిం: 375; తిర్మిజీ: 2446)

గౌరవనీయులైన పాఠకులారా !

మీ వద్దకు క్రమం తప్పకుండా పైగామ్ ఎ హిదాయత్ మాసపత్రిక పంపబడుతోంది. 80 శాతం మంది బకాయిలు చెల్లించ వలసియున్నది. కాబట్టి వాటిని చెల్లించవలసిందిగా మనవి చేసుకుంటున్నాము. మీ మెంబర్‌షిప్ వివరాలు కవర్ పై అతికించిన మీ అడ్రస్ పై లైన్‌లో ఉంటాయి. మొదటి లైన్‌లో మీరు ఎప్పటి వరకు డబ్బులు చెల్లించారు, ఆ తరువాత మీ మెంబర్‌షిప్ నెంబర్, ఆ తరువాత మీ పూర్తి అడ్రస్ ఉంటుంది. దయచేసి మీరు గనక బకాయీ చెల్లించాల్సి ఉంటే వెంటనే మా అడ్రస్‌కు మనిఆడర్ లేదా మా బ్యాంక్ అకౌంట్‌లో డిపాజిట్ చేయగలరు. అలాగే ఎం.వో ద్వారా చందా పంపే పాఠకులు తమ ఇంటి నెంబరు, పోస్టాఫీసు పిన్‌కోడ్ నెంబరు తదితర పూర్తి వివరాలు తమ చిరునామాలో తెలియపరచవలెను. అలాగే మాకు చందా అందిన వెంటనే మీరిచ్చిన చిరునామాకు పత్రికను తప్పక పంపిస్తాము. అనుకోని కారణాల వల్ల మీకు పత్రిక అందనట్లయితే మాకు తప్పక తెలియజేయగలరు.

– పైగామ్ ఎ హిదాయత్ టీమ్

హైదర్ అలీ (1722-1782)

రాజ్యవిస్తరణ కాంక్షతో రగిలిపోతున్న ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకుల పన్నాగాలకు, ఆ శక్తుల తొత్తులైన స్వదేశీయులకు వ్యతిరేకంగా పోరాడి 'దక్షిణ భారత దేశ నెపోలియన్' గా ఖ్యాతి గుడించిన హైదర్ అలీ 1722లో కర్నాటక రాష్ట్రం దేవనహళ్లి గ్రామంలో జన్మించారు. ఆయన తండ్రి ఫతెహ్ ముహమ్మద్ అలీ, తల్లి ముజిదాన్ బేగం. చిన్నతనం నుండి యుద్ధ విద్యలలో ప్రావీణ్యత సంపాదించిన హైదర్ అలీ విద్యాగంధం లేకపోయినా కుశాగ్రబుద్ధి, అసమాన ధారణశక్తి, ధృడ సంకల్పం, ఏకకాలంలో పలు పనులు నిర్వహించగల సామర్థ్యం, ధైర్యసాహసాలు సహజ లక్షణాలు అయ్యాయి. చిన్న వయస్సులోనే ఆయన మైసూర్ రాజ్యం సైన్యంలో భర్తీ అయ్యారు. ఆ క్రమంలో 1749లో జరిగిన దేవనహళ్లి ముట్టడిలో యువసైనికుడిగా హైదర్ అలీ మైసూర్ రాజ్యం పక్షాన ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రశంసలను అందుకుంది. ఆ కారణంగా మైసూరు రాజ్య మంత్రి నంజరాజ్ స్వయంగా ఆయనను 'ఖాన్' బిరుదుతో సత్కరించి గౌరవించారు. హైదర్ అలీని ఒక చిన్నపాటి సైనికదళానికి నాయకుడ్ని చేశాడు. అక్కడి నుండి మైసూరు రాజ్యం పక్షంగా జరిగిన ప్రతి యుద్ధములోనూ హైదర్ అలీ అపూర్వ ధైర్యసాహసాలను ప్రదర్శిస్తూ విజయాలు సాధిస్తూ వచ్చారు. ఆ క్రమంలో 1758లో సర్వసైన్యాధిపతిగా ఎదిగిన హైదర్ అలీ మైసూరు రాజ్యంలో ఏర్పడిన ప్రత్యేక అస్తవ్యస్త పరిస్థితుల నేపధ్యంలో 1761లో మైసూరు రాజ్యం పాలకులయ్యారు. సర్వమత సమవర్తనుడైన హైదర్ అలీ అన్నిమతాల పట్ల సమాదరణ చూపారు. జనరంజకంగా సాగుతున్న హైదర్ అలీ ఎదుగుదల నచ్చని మరాఠాలు, నైజాం నవాబు, ఈస్ట్ ఇండియా కంపెనీకు దోస్తులుగా మారి వారి మీద పలుమార్లు దండయాత్రలు చేశారు. తొలిదశలో హైదర్ కొంత నష్టపోయినప్పటికీ ఆ తరువాత శతృవులను పలుమార్లు చావు దెబ్బ తీసి కంపెనీ సైన్యాధికారులకు సింహస్వప్నమయ్యారు. దుష్టబుద్ధితో హైదర్ అలీని రెచ్చగొట్టి ద్వితీయ మైసూరు యుద్ధానికి ఆంగ్లేయులు శ్రీకారంచుట్టగా శతృవు ఆటకట్టించేందుకు 1780 జులై మాసంలో కుమారుడు టిప్పూ సుల్తాన్ సమేతంగా దండయాత్రకు బయలుదేరిన హైదర్ అలీ ఆర్కాటును పాదాక్రాంతం చేసుకున్నారు. టిప్పూ సుల్తాన్ ఆంగ్లేయులను పారద్రోలి మద్రాసుకు 50 మైళ్ళ దూరంలో ఉన్న కంజీవరాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ అనూహ్య పరాజయాలతో భయకంపితుడైన గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్స్ అదనపు బలగాలను, అవసరానికి మించిన ధనమిచ్చి సర్వసైన్యాధ్యక్షుడు సర్ ఎర్ కూటే ను, మీదకు ఉసిగొల్పాడు. ఒకవైపున విదేశీ శతృవుతో పోరాడుతుండగా పాలేగాండ్లు, మలబారు నాయర్లు, నిజాం నవాబు మద్దతుతో తిరుగుబాటును ప్రకటించినా హైదర్ అలీ, కుమారుడు టిప్పూ సుల్తాన్ వారిని విజయవంతంగా ఎదుర్కొన్నారు. ఈ విధంగా అద్భుత విజయాలతో అప్రతిహతంగా ముందుకు సాగుతున్న యోధుడు హైదర్ అలీ యుద్ధభూమిలో అనారోగ్యం బారినపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా నరసింగరాయుని పేట వద్ద 1782 డిసెంబర్ 7న హైదర్ అలీ కన్నుమూశారు.

1. వజూ చేసేటప్పుడు సలామ్ చేయవచ్చా?

జ : వజూ చేసేటప్పుడు సలాం చేయడం నిషేధమేమీ కాదు. అలాగే వజూ చేస్తున్నవారు తిరిగి జవాబివ్వడంలోనూ తప్పు లేదు. ప్రవక్త మహనీయులు సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు వజూ చేస్తుండగా హజ్రత్ ముహాజిర్ ఇబ్నె కున్‌ఫుజ్ రజియల్లాహు అన్‌హు గారు సలామ్ చేశారు. కాని ప్రవక్త మహనీయులు వజూ పూర్తి అయిన తరువాతే వారి సలామ్‌కు స్పందించారు. వారి సలామ్‌కు జవాబిచ్చి "వజూ లేకుండా అల్లాహ్ నామము పలుకడం ఇష్టంలేక నేను జవాబు ఇవ్వలేదు" అంటూ వజూ చేస్తుండగానే తిరిగి సలాం చేయకపోవడానికి కారణమేమిటో తెలిపారు.

ఈ హదీసు ద్వారా 3 విషయాలు అవగతమౌతున్నాయి: (1) వజూ చేస్తుండగా సలాం చేయడంలో తప్పులేదు. ఎందుకంటే వజూ చేస్తుండగా సలాం చేయడం నిషేధితమైతే వారు సలాం చేసేవారు కాదు. ఒక వేళ వారు తెలియక చేస్తే ప్రవక్త మహనీయులు వారి తప్పును సరిదిద్దుతూ వజూ చేసేటప్పుడు సలాం చేయకూడదని హితబోధ చేసుండేవారు. (2) వజూ చేస్తుండగా జవాబు ఇవ్వొచ్చు. ప్రవక్త మహనీయులు వెంటనే జవాబివ్వకుండా వజూ పూర్తైన తరువాత జవాబు ఇవ్వడం చూసి వజూ చేస్తుండగా జవాబు ఇవ్వకూడదని ఎక్కడ అపోహకు గురౌతారోనని ప్రవక్త మహనీయులు వెంటనే, సమాధానమివ్వక పోవడం వెనుక వున్న అసలు కారణాన్ని వెల్లడించారు. (3) సలాం చేసిన వెంటనే జవాబు ఇవ్వాలి. కాని కొందరు మహాత్ములు, ధర్మనిష్టులు వజూ లేకుండా అల్లాహ్ నామము పలుకడానికి కూడా ఇష్టపడరు. అలాంటి వారు వజూ చేసుకున్నాక జవాబు ఇచ్చినా తప్పులేదు. (కొన్ని సార్లు వెంటనే వజూ చేసి జవాబివ్వడానికి ఆస్కారము లేకపోతే ప్రవక్త మహనీయులు తయమ్ముమ్ చేసి జవాబిచ్చారు (బుఖారీ, ముస్లిం).

ఇక్కడ మరో విషయం గుర్తుంచుకోవాలి. ప్రముఖ ధార్మిక విద్వాంసులు, తబూక్ (సౌదీ అరబ్) లోని జామియా మసీదు యొక్క ఇమామ్ "యహ్‌యా బిన్ మూసా అజ్ జహ్‌రానీ" గారు "అహ్‌కాముస్సలామ్" పేరుతో 123 పేజీల పుస్తకాన్ని రచించారు. అందులో ఇస్లామీయ ఆచరణమైన సలామ్‌కు సంబంధించిన ఎన్నో ఆదేశాలను వారు పాఠకులకు అందించారు. అందులో 72వ పేజీలో వజూ చేసే వారికి

సలామ్ చేయాలా లేదా అనే అంశం పై చర్చిస్తూ వారు ఇలా పేర్కొన్నారు: "ఇంతక ముందు పేర్కొన్నట్లు ముస్లిం సోదరుడు ఎక్కడ ఎదురైనా ముందు సలాం చేయడం సున్నత్. అందులో ఎటువంటి ఆలస్యము చేయకూడదు. దీని వల్ల ఇరువురి హృదయాలలో ప్రేమాప్యాయతలు జన్మిస్తాయి, మంచి సంబంధాలు ఏర్పడతాయి. కాని కొన్ని సందర్భాలలో వెంటనే సలామ్ చేయకుండా కాస్త ఆగి సలామ్ చేయడం మంచిది. ఒక్కొక సారి మన సోదరుడు ఏదో పనిలో ఉంటాడు, ఇరతులతో సంభాషిస్తుంటాడు అలాంటి సమయాలలో సలాం చేస్తే అతడు తన సంభాషణను ఆపి లేదా తన పనిని నిలిపి మీ సలామ్‌కు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. కాబట్టి మనం సలాం చేసి అతడికి ఇబ్బంది కలిగించినట్లు అవుతుంది. అంచేత కాస్త ఆగి అతడు పని పూర్తి చేసుకున్నప్పుడు లేదా మీ వైపు తిరిగి చూసినప్పుడు సలాం చేయాలి. వజూ చేసే సందర్భము కూడా ఇంచు మించు ఇలాంటిదే. వూజూ చేస్తుండగా సలామ్ చేస్తే అతడు మీకు తిరిగి సలాం చేసే ధ్యాసలో వజూ ఎంత వరుకు చేశాడో/అవయవాన్ని ఎన్ని సార్లు కడిగాడో మర్చిపోగలడు లేదా ఏదైనా దువా చదువుతుండొచ్చు అలాంటప్పుడు దువా ఆపి మీకు సలాం చేయడం కాస్త ఇబ్బందిగా అనిపించవచ్చు. అందుకే అతడు వజూ మరియు దువాలను పూర్తి చేసుకున్న తరువాతనే సలాం చేయడం మంచిది."

2. బాత్ రూమ్ లో మూత్ర విసర్జన చేయవచ్చా?

జ: చేయకూడదు. బాత్ రూమ్ లో మూత్రవిసర్జన చేయడం అఇష్టకరమైన కార్యం. హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ముగఫ్ఫల్ రజియల్లాహు అన్‌హు గారి ఉలేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ''ముత్తహమ్'' అంటే హమాములో మూత్రవిసర్జన చేయరాదని ఆదేశించారు, హమాములో మూత్ర విసర్జన చేయడం వల్లే సాధారణంగా మనిషికి వస్‌వసాలు కలుగుతుంటాయని అన్నారు. (తిర్మిజీ: 21; నసాయీ: 36; అబూదావూద్: 27)

కొంత మంది తెలియకో లేదా అనివార్య పరిస్థితుల్లో చేస్తుంటారు. అలాంటివారు బాత్ రూమ్‌ను మళ్ళీ పూర్తిగా శుభ్రం చేసుకొని అందులో గుసుల్ లేదా వజూ చేసుకోవాలి. ఆరిపోయింది కదా అని వదిలేయకూడదు. లేదంటే వజూ లేదా గుసుల్ చేసేటప్పుడు నీటి బొట్లు దానిపై పడి మన బట్టల పైన లేద మన వంటి పైన చిందితే అవి కూడా అపరిశుభ్రమైపోతాయి.

3. ఎడిటర్ ఉమర్ ఫారూఖ్ గారి పేరున ఓ చెల్లి నుండి రెండు పేజీల ఉత్తరం అందింది. అది కాస్త పర్‌సనల్ కావడం వల్ల దాన్ని పుస్తకంలో ప్రచురించకుండా విడిగా జవాబు వ్రాసి పంపాలని అనుకున్నాము. కానీ దానికి వీలు లేక ఇక్కడే జవాబును ప్రచురిస్తున్నాము. పర్సనల్ సమస్య కావడం వల్ల ప్రశ్నను వ్రాయకుండా కేవలం జవాబు మాత్రమే వ్రాస్తున్నాము.

మా పర్యవేక్షకులు హజ్రత్ మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ గారు ఇచ్చిన జవాబు:

వ అలైకుముస్సలాం వ రహ్మతుల్లాహ్ !

సోదరి ! మీ లేఖ ద్వారా మీ పరిస్థితులు తెలిసాయి. మీ భర్త మీకు ఏ లోటు లేకుండా

చూసుకుంటున్నారు, మీ అవసరాలన్నిటినీ తీరుస్తున్నారు. ముందు దీనికి అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకోండి. ఇక వారు..... ఇది వాస్తవానికి చాలా పెద్ద రుగ్మతి. దీని మూలంగా మీరు కూడా మానసికంగా ఎంతో ఉద్రిక్తకు లోనవుతున్నారు. కాని దీని పరిష్కారము ఆవేశం మరియు సమయం సందర్భం చూడకుండా హితబోధ చేస్తుండడం కాదు. కొంత సహనం వహించి, సరైన సమయం చూసి సరైన రీతిలో ధార్మిక బోధనలను చూపి వారికి హితబోధ చేస్తుండాలి. అలాగే అల్లాహ్ తో దుఆ చేస్తుండాలి, ఇన్‌షాల్లాహ్ ఒకానొక రోజు వారిలో తప్పక మార్పు వస్తుంది. మేము కూడా దుఆ చేస్తుంటాము. వస్సలాం.....

పైగామ్ ఎ హిదాయత్ టీమ్ తరువున సోదరికి 4 సలహాలు:

1. "అల్లాహుమ్మ అజిర్‌నీ మిమ్ ముసీబతీ వఖ్ లుఫ్ లీ ఖైరమ్ మిన్ హా"

శ్రద్ధతో ఈ దుఆ ను ఎక్కువగా చదువుతూ ఉండండి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడా ఇబ్బందులలో ఉన్నవారికి ఈ దుఆ ను చదవమని తాకీదు చేసేవారు. స్వయంగా వారు కూడా ఆచరించేవారు. ఈ దుఆ చదవడానికి కచ్చిత సమయమంటూ ఏమీ లేదు. ఎప్పుడైనా, ఎక్కడైనా చదువుకోవచ్చు, అలాగే పరిశుభ్రముగా ఉన్నప్పుడే చదవాలని కూడా లేదు.

2. మనం, మన ఇంట్లో వారు మన పిల్లలు అందరూ ధర్మనిష్టులైపోవాలంటే ప్రవక్త గారి ఈ దుఆను చదువుతూ ఉండాలి:

అల్లాహుమ్మజ్‌అల్ సరీరతీ ఖైరమ్ మిన్ అలానియతీ వజ్‌అల్ అలానియతీ సాలిహా. అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక మిన్ సాలిహి మా తూతిన్నాస మినల్ మాలి వల్ అహ్లి, వల్ వలది గైరిజ్ జాల్లి వలల్ ముజిల్లి.

అనువాదం: ఓ అల్లాహ్ ! నా అంతరంగాన్ని నా బాహ్యము కన్నా ఉత్తమంగా తీర్చిదిద్దండి. నా బాహ్యాన్ని కూడా సంస్కరించండి. ఓ అల్లాహ్ ! మీరు మీ దాసులకు అనుగ్రహించే సజ్జన కుటుంబీకులు, మంచి సంపద, మంచి సంతానము –ఎవరైతే న్వయంగా మార్గవిహీనులు కారు, ఇతరులను కూడా మార్గవిహీనులు చేయరో– నాకు కూడా అనుగ్రహించండి. (సుననే తిర్మిజీ)

3. దువాతోపాటు దవా కూడా అవసరం. మీరు హితబోధ చేస్తే, భార్యే కదా అని మీవారు లెఖ్కచేయకపోవచ్చు. అందుకు మీ ప్రాంతానికి చెందిన విద్వాంసులను సంప్రదించి వారి ద్వారా హితబోధ చేయించండి.

4. అలాగే సాధ్యమైతే వారిని జమాత్ లోకి తీసుకెళ్లమని చెప్పండి. మాకు తెలిసి దీనికన్నా సులువైన మార్గం మరొకటి లేదు. జమాత్ లో ఒక మంచి ధార్మిక వాతావరణం ఉంటుంది, 4 గంటల కితాబూర్ రికాక్ తాలీమ్ ద్వారా మనిషి హృదయం కొంత మెత్తబడుతుంది, మనసు దైవం గురించి, మరణాంతర జీవితం గురించి ఆలోచించడం మొదలెడుతుంది. మెల్లగా దైవ భీతి పెంపొందుతుంది. అప్పుడు చేసిన హితబోధ మనిషి హృదయాన్ని తాకుతుంది. అలాగే మార్పు ఒక్క రోజులోనే రావాలంటే అది దాదాపు అసంభవం. సహనం, నమ్మకం, ప్రార్ధనా, ప్రయత్నం, ఆ పై దేవుని అనుగ్రహం ఇవన్నీ కూడుకున్న తరువాతే ఫలితం కనిపిస్తుంది.

ఖుర్‌ఆన్ కా పైగామ్

సారే జహాఁ కో బనానే వాలే
ఆప్నే రబ్ కే నామ్ కో పఢో

సూరే కౌసర్

తీన్ ఆయతోఁ వాలీ యే సూరత్ మక్కీ హై.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ بسم الله الرحمن الرحيم

షురూ అల్లాహ్ కే నామ్ సే జో సబ్ పర్ మెహెర్బాన్ హై బొహొత్ మెహెర్బాన్ హై.

ఇన్నా ఆతైనా కల్ కౌసర إِنَّا أَعْطَيْنَاكَ الْكَوْثَرَ

(అయే పైగంబర్ !) యకీన్ జానో, హమ్ నే ఆప్ కో కౌసర్ అతా కర్‌దీ హై.

"కౌసర్" కే లఫ్‌జీ మానా హై "బొహొత్ జ్యాదా భలాయి" ఔర్ కౌసర్ జన్నత్ కి ఉస్ హౌజ్ కా నామ్ భీ హై జో హుజూరే అఖ్‌దస్ సల్లల్లాహు అలైహి వసల్లం కే తసర్రుఫ్ మే దీజాయేగీ. ఔర్ ఆప్ కీ ఉమ్మత్ కే లోగ్ ఉస్ సే సైరాబ్ హొంగే. హదీస్ మే హై కే ఉస్ హౌజ్ పర్ రఖే హువే బర్తన్ ఇత్నే జ్యాదా హొంగే జిత్నే ఆస్మాన్ కే సితారే. యహాఁ యే లఫ్జ్ అగర్ "బొహొత్ జ్యాదా భలాయీ" కే మానా మే లియాజాయే తో ఉస్ భలాయీ మే హౌజే కౌసర్ భీ దాఖిల్ హై.

ఫసల్లి లిరబ్బిక వన్‌హర్ فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ

లిహాజా ఆప్ అప్నే పర్వర్‌దిగార్ (కీ ఖుష్‌నూదీ) కేలియే నమాజ్ పఢియే ఔర్ ఖుర్బానీ కీజియే.

ఇన్న షానిఅక హువల్ అబ్‌తర్ إِنَّ شَانِئَكَ هُوَ الْأَبْتَرُ

యఖీన్ జానో తుమ్‌హారా దుష్మన్ హి వో హై జిస్కీ జడ్ కటీహువీ హై.

సమీక్ష:

ఖురాన్ ఎ కరీమ్ మే అసల్ లఫ్జ్ "అబ్తర్" హై. ఇస్కే లఫ్జీ మానా హై "జిస్కీ జడ్ కటీ హువీ హెూ" ఔర్ అరబ్ కే లోగ్ ఉస్ షఖ్స్ కో "అబ్తర్" కెహ్తే" థే జిస్కీ నసల్ ఆగే నా చలే. యానీ జిస్కీ కోయీ నరీనా (మర్ద్) ఔలాద్ నా హెూ. జబ్ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కే బేటే కా ఇంతేఖాల్ హువా తో ఆప్ కే దుష్మనోం నే (జిన్మే ఆస్ ఇబ్నే వాయిల్ పేష్ పేష్ థా) ఆప్ అలైహిస్సలామ్ కో యే తానా దియా కే (మాజల్లాహ్) ఆప్ అబ్తర్ హైం. ఔర్ ఆప్ కీ నసల్ నహీ చలేగీ. ఉస్కే జవాబ్ మే ఇస్ ఆయత్ మే ఫర్మాయా హై కే ఆప్ కో తో అల్లాహ్ తఆలా నే కౌసర్ అతా ఫర్మాయా హై, ఆప్ కే ముబారక్ జికర్ ఔర్ ఆప్ కే దీన్ కో చలానేవాలే తో బేషుమార్ హెూంగే. అబ్తర్ తో ఆప్ కా దుష్మన్ హై జిస్కా మర్నే కే బాద్ నామోనిషాన్ భీ నహీ రహేగా. చునాన్ చే ఐసా హీ హువా కే ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లం కా తజ్కిరా ఔర్ ఆవ్ కీ సీరతే తయ్యిబాతో అల్హందులిల్లాహ్ జిందా జావీద్ హై, ఔర్ తానే దేనే వాలోం కో కోయీ జాన్తా భీ నహీ. ఔర్ అగర్ కోయీ ఉన్ కా జికర్ కర్తాభీ హై తో బురాయీ సే కర్తా హై.

మష్వరోం/షికాయతోం కేలియే రాబ్తా కరేం

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony, Saidabad,
Hyderabad - 500059.
Phone: 9030557865
paighamehidayath.weebly.com

خریداروں کیلئے خاص خبر

